RNI NO: APTEL/26/A5325

మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 96 ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 4 వెల రూ. 2 బుధవారం -23 - సెప్టెంబర్ - 2026

Published From : Chittoor circulated by YSR Kadapa I Anatapuram I Kurnool I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

'దబాయించడం, బుకాయించడమే కాదు...

ఎదురుదాడికి దిగుతున్నారు.

- ఏపీలో ప్రజాస్వామ్యం ఉందా?: సజ్జల
- డీఎస్సీలో అక్రమాలు చేసి, ఆ తప్పుల నుంచి బయటపడేందుకే వెన్నుపోట్ల పార్టీ దాడుల్ని కొనసాగిస్తోందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఎస్సీ అక్రమాలపై కూటమి ప్రభుత్వ ఆటలు సాగవని. న్యాయ స్థానాల ద్వారా పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

డీఎస్సీలో అక్రమాలు చేసి, ఆ తప్పుల నుంచి బయటపడేందుకే వెన్నుపోట్ల పార్టీ దాడుల్ని కొనసాగిస్తోందని మిగతా 2లో

'సర్' ప్రక్రియ పేరుతో

వికృత చేష్టలకు పాల్పడుతున్నారు

- సర్ పేరుతో వికృత చేష్టలకు పాల్పడుతున్నారన్న నారాయణ
- అద్వానీ, జైశంకర్ వంటి ప్రముఖులకు కూడా నోటీసులు జారీ చేశారని విమర్శ
- వివాహానంతరం మహిళల ఇంటిపేర్లు మారడాన్ని కూడా పెద్ద సమస్యగా చూపుతున్నారని మండిపాటు

ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రక్షాళన (సర్) పేరుతో చేపడుతున్న వింత, వికృత చర్యలు ప్రజల ప్రాథమిక ఓటు హక్కును కాపాడేలా లేవని, విజ్ఞతలేని తీరుతో ఓటర్లను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని సీపీఐ సీనియర్ నేత నారాయణ మిగతా 2లో

- నారావారిపల్లి జన్మనిస్తే.. కుప్పం రాజకీయ జన్మనిచ్చింది : సీఎం చంద్రబాబు
- జూనియర్ డాక్టర్లకు ఏపీ సర్కార్ శుభవార్త.. స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు జారీ
- ఆయన జ్ఞాపకాలు మదిలో నిలిచి ఉంటాయి: శివప్రసాద్‌పై చంద్రబాబు
- మాజీ ఎంపీ నరమల్లి శివప్రసాద్ వర్ధంతి
- నివాళులర్పించిన సీఎం చంద్రబాబు
- శివప్రసాద్ తన చిన్ననాటి స్నేహితుడని పేర్కొన్న ముఖ్యమంత్రి
- మంత్రిగా, ఎంపీగా ప్రజాసేవతో పాటు సినిమా, నాటక రంగంలో ప్రత్యేకతను చాటుకున్నారన్న చంద్రబాబు

నా పాలనలో ఏ డీఎస్సీలోనూ

అవకతవకలు జరగలేదు

ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి.. సాక్ష్యాధారాలతో నిరూపిస్తాం

కుప్పంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ నిర్వహణపై ప్రతిపక్షాలు కావాలని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. డీఎస్సీకి అనలైన చిరునామా చంద్రబాబు, టీడీపీయేనని, 16 వేల మందికి పైగా మిగతా 2లో

- ఆర్థిక వనరుల సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి
- కీలక ప్రాజెక్టులకు నిధుల కోసం ప్రైవేటు పెట్టుబడులపై దృష్టిపెడతాం... పెట్టుబడిదారుల నష్టభయం తగ్గించేలా ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తాం
- 30 వేల ఎకరాల్లో నెట్-జీరో మెగాసిటీగా భారత్ ఫ్యూచర్ సిటీ
- తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ దాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.
- మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు.
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి ఆర్థిక వనరుల సమీకరణ'సదస్సులో తెలంగాణ నుంచి భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌లో

తెలంగాణ కీలకం

ఇక అప్పులపైనే ఆధారపడం

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఇకపై కేవలం ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడే పాత విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూర్చుకొనే విధానంలో కచ్చితమైన మార్పు రావాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో శనివారం జరిగిన 'వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణానికి మిగతా 2లో

కర్బన ఉద్గారాలపై అభివృద్ధి చెందుతున్న దేశాలనే నిందించడం సరికాదు

- వాతావరణంలో కలుస్తున్న కర్బన ఉద్గారాలకు బాధ్యతను అభివృద్ధి చెందుతున్న దేశాలపైనే పెట్టడం సరికాదని ప్రధాని మోదీ అన్నారు.
- ఇందుకు కారణం అవుతున్న దేశాలను వదిలేసి ప్రతిసారీ భారత్ వంటి దేశాలనే నిందిస్తున్నారన్నారు.

వాతావరణంలో కలుస్తున్న కర్బన ఉద్గారాలకు బాధ్యతను అభివృద్ధి చెందుతున్న దేశాలపైనే పెట్టడం సరికాదని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు కారణం అవుతున్న దేశాలను వదిలేసి ప్రతిసారీ భారత్ వంటి దేశాలనే నిందిస్తున్నారన్నారు. మిగతా 2లో

ఎండాకాలం బూచి చూపి

రైతులకు నీళ్లివ్వరా?

- జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే నీటిని విడుదల చేయాలన్న డీకే అరుణ
- జలాశయంలో ప్రస్తుతం సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడి
- రైతులు చేపట్టిన ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టీకరణ

పాలమూరు జిల్లాలోని జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి నీటి కోసం రైతాంగం అల్లాడుతుంటే, రాబోయే ఎండాకాలాన్ని బూచిగా చూపి కాలువలకు నీటిని నిలిపివేయడం ఏమాత్రం సమంజసం కాదని మిగతా 2లో

గురువులపై గొడ్డలి పార్టీ నాయకుల

దాడులు క్షమించరాని నేరం

- మెగా డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదు
- ఇదే మాట స్పష్టం చేసిన హైకోర్టు, విద్యాశాఖాధికారులు
- లిక్కర్ కేసుల నుంచి డైవర్షన్ కోసం దాడులు
- జగన్ కు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలి
- మెగా డీఎస్సీపైనా, గ్రూప్ 1 మూల్యాంకనంపైనా చర్చకు రెడీ
- జగన్ మాటలు నమ్మితే జైలుకే...
- రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- వైసీపీ క్యాడర్ కు మంత్రి సవిత హెచ్చరిక

'గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః అంటూ గురువులను దైవంగా కొలుచుకునే సమాజం మనది, అటువంటి దైవాలపై గొడ్డలి పార్టీ గూండాలు దాడి చేయడం దారుణం... ఒకవైపు లిక్కర్ స్కామ్, మరో వైపు గ్రూప్ 1 పోస్టుల మూల్యాంకనంలో అక్రమాలు బయటకు రావడంతో జగన్ బ్యాచ్ లో గగ్గోలు మొదలైంది... టీచర్ల ఆత్మగౌరం దెబ్బతీసేలా, వారిని కష్టాన్ని తక్కువ చేసి చూపేలా మెగా డీఎస్సీలో అక్రమాలు అంటూ విష ప్రచారం మిగతా 2లో

"మున్సిపల్ ఎన్నికల్లో అంతకన్నా ఎక్కువ సీట్లు గెల్చుకోవాలి"

- గుంటూరులో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు.
- గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది.

గుంటూరులో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మిగతా 2లో

దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయి

టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం

- స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం
- దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ
- రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని విమర్శ
- ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు

విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ మూకలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

జూరాల ఆయకట్టు పంటలను కాపాడాలి

రైతుల పక్షాన పోరాడుతున్న నేతల అరెస్టు దుర్మార్గం

కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి న్యాయమైన డిమాండ్‌తో నిరసనకు సిద్ధమైన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ సర్కారు కుట్ర చేస్తోందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో మండిపడ్డారు.

కళ్లముందే పంటలు ఎండిపోయి అల్లాడుతున్న అన్నదాతల గోసను ప్రభుత్వం తీర్చాల్సిందిపోయి

పిఠాపురంలో రూ. 6 కోట్లతో

11 చెరువుల ఆధునీకరణ

మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్

- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫకృద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
- గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి

ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్

సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫకృద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా 2లో

"మున్సిపల్ ఎన్నికల్లో అంతకన్నా ఎక్కువ సీట్లు గెల్చుకోవాలి"

ఇందులో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు."2021లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ 57 డివిజన్లకు 46 డివిజన్లు పార్టీ గెలుచుకుంది. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో అంతకన్నా ఎక్కువ సీట్లు గెల్చుకోవాలి. అందరూ కలిసికట్టుగా ఎన్నికల పని చేయాలి. అభ్యర్థి ఎవరైనా అందరూ కలసికట్టుగా పనిచెయ్యాలి. ప్రతి కుటుంబానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలి. గతంలో ఎలా గెలిచామో ఈసారి కూడా అలానే గుంటూరు మేయర్ గెలుచుకోవాలి" అని చెప్పారు.మాజీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామి రెడ్డి మాట్లాడుతూ.. 'గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్లకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలి. గుంటూరు మున్సిపల్ పీఠాన్ని గెలుచుకొని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి గిఫ్టుగా ఇవ్వాలి. అందరూ సమన్వయంతో పనిచేసి ఒక ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్దాం. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పై వైఎస్సార్‌సీపీ జెండా ఎగరటం ఖాయం" అని చెప్పారు.మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. "వైఎస్సార్‌సీపీకి మహిళలు వెన్నెముక. పార్టీ జెండాను మోసే కార్యకర్తలకే ప్రాధాన్యం ఉంటుంది. పార్టీలో కష్టపడిన వారికి న్యాయం జరుగుతుంది. మనం గర్వపడే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ప్రతి ఒక్క కార్యకర్త కూడా 2029లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు" అని తెలిపారు.ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ... "డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి వైఎస్ జగన్ వైఎస్సార్‌సీపీని స్థాపించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలనుంచి పుట్టిన పార్టీనే వైఎస్సార్‌సీపీ. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి రెండడుగులు ముందుకు వేస్తే వైఎస్ జగన్ నాలుగడుగులు ముందుకు వేశారు. 76 డివిజన్లలో వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.

కర్బన ఉద్గారాలపై అభివృద్ధి చెందుతున్న దేశాలనే నిందించడం సరికాదు

"పర్యావరణం భవిష్యత్తు-వాతావరణ గతిశీలత' అనే అంశంపై జాతీయ హరిత ట్రైబ్యునల్ నేతృత్వంలో శనివారమిక్కడ మొదలైన 2రోజుల అంతర్జాతీయ సదస్సుకు మోదీ హాజరయ్యారు. ప్రపంచ సగటులో సగానికంటే తక్కువగానే భారత్‌లో కర్బన ఉద్గారాల స్థాయి ఉందని అన్నారు. జీ-20 దేశాల్లో ఒక్క భారత్ మాత్రమే పారిస్ సదస్సుకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని తెలిపారుదేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా మార్చే ప్రయాణంలో యువతదే కీలక పాత్ర అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రభుత్వంలో కొత్తగా ఉద్యోగాలు పొందిన వారు సమర్థత, నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని ఉద్బోధించారు. ప్రజా సేవను దేశ సేవగా భావించాలని, పౌరులకు ప్రాధాన్యతనిచ్చే దృక్పథం (సిటిజన్ ఫస్ట్ అప్రోచ్)తో విధులు నిర్వర్తించాలని కోరారు. శనివారం దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో 51వేల మందికిపైగా యువత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకపత్రాలు అందుకున్నారు. రెవెన్యూ, ఆర్థిక, రైల్వే, హోం, ఆరోగ్యం తదితర కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో వీరు సేవలందించనున్నారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటి వరకూ ఉద్యోగాలు పొందిన వారి సంఖ్య సుమారు 12.75 లక్షలకు చేరింది. నియామకపత్రాల అందజేత కార్యక్రమానికి ప్రధాని వర్చువల్‌గా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు, వారి కుటుంబాలకు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి అభ్యర్థుల కఠోర శ్రమతో పాటు వారి కుటుంబాల త్యాగాలు కూడా కారణమని పేర్కొన్నారు. మారుతున్న ఆర్థిక వ్యవస్థ, పరిస్థితులకు అనుగుణంగా యువతను సిద్ధం చేయడంతో పాటు ఉపాధి కల్పనపై దృష్టి సారించామని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ విద్యా విధానం, స్కిల్ ఇండియా, పీఎం కౌశల్ వికాస్ యోజన వంటి కార్యక్రమాలను ఉదహరించారు. 'పీఎం సేతు' కార్యక్రమాన్ని కూడా ప్రస్తావించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి, పెట్టుబడుల్లో సుమారు 12 శాతం పెరుగుదల ఆర్థిక పురోగతికి సంకేతాలని ప్రధాని పేర్కొన్నారు.

ఎండాకాలం బూచి చూపి రైతులకు నీళ్లివ్వరా?

మండిపడ్డారు. జూరాల జలాశయంలో ప్రస్తుతం సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, కృష్ణా నదికి ఇంకా వరద వచ్చే అవకాశం కూడా ఉందని స్పష్టం చేశారు.ఒకవేళ వేసవిలో తాగునీటి ఎద్దడి వచ్చినా, ఎగువన కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి అక్కడి నుంచి నీటిని తెప్పించుకునేందుకు చొరవ చూపవచ్చని డీకే అరుణ సూచించారు. జూరాల డ్యాం రోడ్డు, కలెక్టరేట్ ఎదుట రైతులు చేపట్టిన ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని, రైతుల పోరాటానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నీటి కొరత తీవ్రతను వివరిస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించారు. సాగు చేసిన పంటలు చేతికందేలా కాలువలకు నీరు విడుదల చేయాలని కోరడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని రైతులు కూడా పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు.

గురువులపై గొడ్డలి పార్టీ నాయకుల దాడులు క్షమించరాని నేరం

మొదలు పెట్టారు...రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ...టీచర్లపైనా, సామాన్యులపైనా దాడులు చేస్తే ఊరుకోబోమని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం..'అని జగన్ ను, వైసీపీ నాయకులను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. జగన్ కు దమ్ము, ధైర్యం ఉంటే మెగా డీఎస్సీ, గ్రూప్ 1 పోస్టుల మూల్యాంకనంపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. వైసీపీ కార్యకర్తలను జగన్ రెడ్డి పావులుగా వాడుకుంటున్నారన్నారు. ఆయన మాటలు నమ్మి దాడులకు తెగబడితే నష్టపోయేది వైసీపీ కార్యకర్తలేనన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డికి తమకష్టాలు చెప్పుకోడానికి వచ్చిన టీచర్లపై గొడ్డలి పార్టీ గూండాలు దాడులు చేయడం బాధాకరమన్నారు. గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః అంటూ గురువులను దైవంగా కొలిచే సమాజం మనదన్నారు. అటువంటి దైవాలపై జగన్ గ్యాంగ్ దాడులు చేయడం క్షమించరాని నేరమన్నారు. 2025 మెగా డీఎస్సీలో టీచర్ అభ్యర్థులు రేయింబవళ్లు కష్టపడి లక్ష్యం సాధించారన్నారు. అటువారి కష్టాన్ని తక్కువ చేసి చూపుతూ, ఆత్మగౌరవం కించపరిచేలా నీలి మీడియాలో విషపు రాతలు రాస్తూ గొడ్డలి పార్టీ నాయకులు రాక్షానందం పొందుతున్నారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మంత్రి నారా లోకేశ్ ఎంతో పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుంటే 2025 మెగా డీఎస్సీ నిర్వహించారని మంత్రి సవిత కొనియాడారు. స్పోర్ట్స్ కోటాలోగాని, మరేకోటాలోగాని ఎటువంటి అక్రమాలు జరగలేదని హైకోర్టు, విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేశారన్నారు. కనీస అవగాహన కూడా లేకుండా జగన్, గొడ్డలి పార్టీ నాయకులు మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. జగన్ కు దమ్ము, ధైర్యం ఉంటే మెగా డీఎస్సీపైనా, ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ 1 మూల్యాంకనంపైనా చర్చకు రావాలని మంత్రి సవిత సవాల్ విసిరారు.గ్రూప్ 1 పోస్టుల మూల్యాంకనం ఎల్.కె.జి. విద్యార్థుల మాదిరిగా మూడు పర్యాయాలు దిద్దారని సిట్ నివేదికలో బయటపడిందని మంత్రి సవిత తెలిపారు. లిక్కర్ కుంభకోణంలో జగన్ సహా వైసీపీ పెద్ద తలకాయలు అరెస్టయ్యే అవకాశముందనే వార్తలు మీడియాలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఈ వార్తల నుంచి ప్రజలను డైవర్ట్ చేయడానికి విజయవాడలోని శాప్ కార్యాలయంపైనా, ఉపాధ్యాయులపైనా గొడ్డలి పార్టీ గూండాలు దాడులకు తెగబడ్డారన్నారు. సమాజాన్ని ఉన్నతమార్గంలో పయనించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయులపై జగన్ పార్టీ నాయకులు, గూండాలు దాడులు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా దాడులకు తెగబడితే చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని మంత్రి సవిత హెచ్చరించారు.జగన్ రాజకీయ కుట్రలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పావులు కావొద్దని మంత్రి సవిత హితవు పలికారు. జగన్ కు ప్రజాస్వామ్యంపైనా, చట్టాలపైనా గౌరవం లేదని, ఆయన మాటలు నమ్మి దాడులు చేస్తే జైలు పాలవ్వడం ఖాయమని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, రాష్ట్రంలో అల్లకల్లోలాలు సృష్టిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. అయిదేళ్ల జగన్ అసమర్థ పాలన, రెండేళ్ల సీఎం చంద్రబాబు పాలన బేరీజు వేసుకుకోవాలన్నారు. జగన్ ను నమ్ముకుంటే జైలేనని, చంద్రబాబును నమ్మకుంటే అభివృద్ధి అని వైసీపీ నాయకులకు మంత్రి సవిత హితవు పలికారు.

'దబాయించడం, బుకాయించడమే కాదు... ఎదురుదాడికి దిగుతున్నారు.

వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అక్రమాలపై కూటమి ప్రభుత్వ ఆటలు సాగవని. న్యాయ స్థానాల ద్వారా పోరాడుతామని ఆయన హెచ్చరించారు. అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నించారాయన.సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన సజ్జల.. డీఎస్సీ అక్రమాలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కూటమి శ్రేణులు దాడులకు తెగబడుతున్న ఘటనలను ఆయన తీవ్రంగా ఖండించారు. 'దబాయించడం, బుకాయించడమే కాదు... ఎదురుదాడికి దిగుతున్నారు. శాంతియుతంగా ధర్నాలు చేస్తున్న వారిపై దాడులకు తెగబడుతున్నారు. నియంతల పాలన సమయంలో కూడా ఇలా జరగలేదు. అబద్ధం, దుర్మార్గం, బరితెగింపు, క్రూరత్వం కలిపితే అది వెన్నుపోట్ల పార్టీ. చంద్రబాబుకు కొడుకు తోడయ్యాక ఈ పరిస్థితులు మరింత దిగజారాయి.డీఎస్సీ అభ్యర్థి కోర్టుకు వెళితే అసలు బండారం బయటపడింది. డీఎస్సీలో మోసపోయిన అభ్యర్థులకు న్యాయం చేయకపోతే ఎలా? డీఎస్సీలో ఎన్ని కుంభకోణాలు జరిగాయో అన్నీ ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. టెట్ పాస్ కానీ వారికి ఉద్యోగాలు ఇచ్చారు. సంబంధం లేని సబ్జెక్టులలోనూ ఉద్యోగాలు ఇచ్చారు. చివరికి పరీక్షా పేపర్లు కూడా అమ్ముకున్నారనే వార్తలు వచ్చాయి. మాపై దాడులు చేస్తూనే.. మరోవైపు ఉపాధ్యాయులపై వైఎస్సార్‌సీపీ నేతలే దాడులు చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. తప్పు చేసి కూడా దబాయించాలని చూస్తున్నారు.

'సర్' ప్రక్రియ పేరుతో వికృత చేష్టలకు పాల్పడుతున్నారు

ఘాటుగా విమర్శించారు. సర్ ప్రక్రియ పేరుతో ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న వైఖరి 'ఎద్దు ఈనిందంటే దూడను గాట్లో కట్టేయమన్నట్లుగా' ఉందని ఎద్దేవా చేశారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా సాంకేతిక లోపాలు, తప్పులు ఉంటే వాటిని క్షేత్రస్థాయిలో సరిదిద్దాలే తప్ప, దేశ మాజీ ఉపప్రధాని ఎల్.కె. అద్వానీ, ప్రస్తుత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వంటి అత్యున్నత ప్రముఖులకు కూడా నోటీసులు జారీ చేయడం ఏ రకమైన ప్రక్షాళన అని ఆయన నిలదీశారు. పేర్లలో చిన్నపాటి స్పెల్లింగ్ పొరపాట్లు, వివాహానంతరం మహిళల ఇంటిపేర్లు మారడం వంటి అత్యంత సహజమైన అంశాలను కూడా పెద్ద సమస్యలుగా చిత్రీకరించడం, తాతముత్తాతల పుట్టిన తేదీలను వెతకాలంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం విడ్డూరంగా ఉందని నారాయణ మండిపడ్డారు. దేశంలో ఉన్న కోట్లాది మంది ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో ఎన్నికల సంఘం అత్యంత పారదర్శకంగా, రాజ్యాంగబద్ధమైన నిష్పక్షపాతంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రధాని కార్యాలయం నడిపించే ఒక 'సురభి నాటకం'లో స్వయంప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్ అపవిత్రమైన పావుగా మారకూడదని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం

ఆర్థిక వనరుల సమీకరణ'సదస్సులో తెలంగాణ నుంచి భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, ఇతర కీలక ప్రాజెక్టుల కోసం ఇకపై ప్రైవేటు పెట్టుబడులు, సంస్థాగత నిధులు, సావరిన్ ఫండ్స్‌ను భారీగా సమీకరించే సమూనా వైపు రాష్ట్రం దృష్టి సారిస్తోందని చెప్పారు. ప్రాజెక్టుల్లో పెట్టుబడిదారుల రిస్?కను తగ్గించడానికి, వయబిలిటీ గ్యాప్ పూడ్చడానికి ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తామన్నారు. ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యాలు (పీపీపీ), గ్రీన్ బాండ్లు, బ్లెండెడ్ ఫైనాన్స్ మార్గాలను మరింత బలోపేతం చేస్తామని భట్టి వివరించారు.

వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం..

దేశాన్ని 2047 నాటికి అభివద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగుతున్న వికసిత్ భారత్ ప్రయాణంలో తెలంగాణ కీలక భూమిక పోషిస్తుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 2025--26 నాటికి తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 17.82 లక్షల కోట్లకు చేరిందన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం ఇది 10.7 శాతం వృద్ధి అని.. స్థిర ధరల ప్రకారం వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి 8.5 శాతంగా అంచనా వేశామని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం జాతీయ సగటు రూ. 2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండి రూ. 4,18,931కి చేరిందని భట్టి గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వివరించారు. రాష్ట్ర సమతుల్య అభివృద్ధి కోసమే క్యూర్, ప్యూర్, రేర్ అనే ప్రత్యేక సమూనాను అమలు చేస్తున్నట్లు భట్టి వివరించారు. అలాగే దేశంలోనే తొలి నెట్--జీరో, ఏఐ ఆధారిత గ్రీన్ మెగాసిటీగా 30 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి వెల్లడించారు.

యువతే తెలంగాణ అసలైన బలం...

రాష్ట్ర యువతే తెలంగాణ అసలైన బలమని భట్టి పేర్కొన్నారు. ఉన్నత విద్యకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. సామాజిక భద్రత, మెరుగైన వైద్యం, మహిళా సాధికారతతో కూడిన సమ్మిళిత అభివృద్ధే రాష్ట్ర విధానమని భట్టి వివరించారు. వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దేశం నిర్దేశించుకున్న భారీ ఆర్థిక లక్ష్యాలను సుదూర ఆశయాలుగా కాకుండా, తక్షణ కార్యాచరణ బాధ్యతగా తెలంగాణ భావిస్తోందని చెప్పారు. శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 'వికసిత్ భారత్ వైపు భారతదేశ ప్రయాణానికి ఆర్థిక సహకారం' సదస్సులో భట్టి మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని కేంద్రం లేదా రాష్ట్రాలు విడివిడిగా సాధించలేవని, సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కేవలం నిధులను కోరేందుకు కాకుండా, స్పష్టమైన అభివృద్ధి ప్రణాళిక, దీర్ఘకాలిక లక్ష్యంతో ఈ చర్చలో పాల్గొంటోందని తెలిపారు. తెలంగాణ బలమైన ఆర్థిక పునాదులతో తదుపరి దశ వృద్ధికి సిద్ధంగా ఉందని చెప్పారు. 2025-26లో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని, ప్రస్తుత ధరల ప్రకారం 10.7 శాతం వృద్ధి నమోదైందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది జాతీయ సగటు రూ.2,19,575తో పోలిస్తే దాదాపు రెండింతలని వివరించారు. సేవల రంగం 13.5 శాతం, ద్వితీయ రంగం 9.4 శాతం వృద్ధి సాధించాయని తెలిపారు. ఇదే వృద్ధి పథంలో కొనసాగితే 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ 1.21 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా ఉంది..అయితే రాష్ట్ర ప్రభుత్వం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించిందని వెల్లడించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నిర్మించాలంటే మౌలిక వసతులకు నిధులు సమకూర్చే విధానంలో మార్పు అవసరమని భట్టి పేర్కొన్నారు. అభివృద్ధి ఒకే నగరానికి పరిమితం కాకూడదన్న లక్ష్యంతో తెలంగాణ 'క్యూర్, ప్యూర్, రేర్' పేరుతో మూడు పరస్పర అనుసంధానిత ఆర్థిక ప్రాంతాలతో ప్రత్యేక అభివృద్ధి సమూనాను రూపొందించిందని పేర్కొన్నారు. భవిష్యత్ నగరాలకు సమూనాగా 30 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

నా పాలనలో ఏ డీఎస్సీలోనూ అవకతవకలు జరగలేదు

ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. సీఎం పదవిలో తనకు ఇది 17వ సంవత్సరమని, తన హయాంలో నిర్వహించిన ఏ డీఎస్సీలోనూ ఎలాంటి అవకతవ కలకు చోటులేదన్నారు. తగిన ఆధారాలు ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని, అంత ధైర్యం లేకపోతే కోర్టుకు వెళ్లాలని సవాలు విసిరారు. చట్టసభకు వస్తే సాక్ష్యాధారాలతో వారి బండారాన్ని బయటపెడతామని హెచ్చరించారు.

దమ్ముంటే అసెంబ్లీకి రండి..

వైసీపీ హయాంలో జరిగిన జే-బ్రాండ్స్ మద్యం అక్రమాలు, ఏపీపీఎస్సీ భర్తీల్లో జరిగిన ఘోరాలపై సమాధానం చెప్పే ధైర్యం వారికి ఉందా అని సీఎం ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో తీసుకెళ్తుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. సమాజ నికి మార్గదర్శకులుగా నిలిచే ఉపాధ్యాయులపై వైసీపీ రౌడీలు దాడులకు తెగబడటం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్న ఆ పార్టీ అసలు "గొడ్డలి పార్టీ" అని, ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు వారికి లేదని దుయ్యబట్టారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి, కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా గట్టి బుద్ధి చెప్పారని చంద్రబాబు గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వారికి ఒక్క సీటు కూడా రాకుండా ప్రజలు మళ్లీ తగిన తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం అవినీతికి ఏమాత్రం చోటు ఉండదని, విమర్శలు మాని దమ్ముంటే సభకు వచ్చి చర్చించాలని ప్రతిపక్ష నాయకులకు స్పష్టమైన సవాలు విసిరారు.

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ దాడులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కుప్పం బహిరంగ సభలో స్పందిస్తూ.. టీచర్లపై వైసీపీ నేతల దాడిని తప్పుపట్టారు. డీఎస్సీ ఉద్యోగాలు తమ కష్టార్జితమని టీచర్లంతా నినదిస్తున్నారని.. ఫేక్ పార్టీ అందరినీ ఫేక్ అంటే సహించేది లేదని విజయవాడలో స్పోర్ట్స్ టీచర్లు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఇవాళ విజయవాడలో గురువులపై రౌడీలు దాడి చేస్తున్నారని మండిపడ్డారు. టీచర్లపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని... చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'సీబీఎన్ జారీ చేసిన డీఎస్సీ నోటిఫికేషన్లలో అవినీతే జరగలేదు.. నా హయాంలో ఎప్పుడూ పేపర్ లీక్ కాలేదు. సీబీఎన్ పాలనలో టీచర్ల రిక్రూట్మెంట్, డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం... ఇదీ మన ట్రాక్ రికార్డ్ అని వెల్లడించారు.నియామకాలు జరిగిన ఏడాది తర్వాత ఇప్పుడు లేనిపోని దుష్ప్రచారం చేస్తూ బురద జల్లుతున్నారని సీఎం మండిపడ్డారు. కర్నూలు కొండారెడ్డి బురుజు, విజయవాడలో అంబేద్కర్ విగ్రహం, విశాఖలో సముద్రం ఒడ్డున దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ టీచర్లు గర్జించారన్నారు. ఫేక్ పేపర్‌కు చెందిన రిపోర్టర్ ఓ ఉపాధ్యాయుడిపై దాడి చేశారంటే... వైసీపీ మూకలు ఎంతకు బరితెగించాయో అర్థం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి వాళ్లను ఇంకా ఉపేక్షించాలా..? వీరిలాగే కొనసాగితే ఆస్తులకు ఆడబిడ్డలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి వచ్చి చర్చిస్తే సాక్ష్యాధారాలతో చూపించి వారి నోళ్లు మూయిస్తామని తెలిపారు. చట్టబద్ధంగా జరిగిన ప్రక్రియపై అవసరమైతే కోర్టులకు వెళ్లొచ్చని... కానీ దాడులేంటీ...? ఉపాధ్యాయులపై రౌడీలను ఎగదొయడమేంటీ అంటూ ఫైర్ అయ్యారు.2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని... రాష్ట్రానికి అది మామూలు నష్టం కాదని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. నాటి పాలనలో పాలకులే రౌడీయిజం చేశారని.. దారుణాలకు పాల్పడ్డారని వ్యాఖ్యానించారు. కుప్పం వస్తే తనను కూడా ఇబ్బందులు పెట్టారని.. దౌర్జన్యాలకు దిగారని మండిపడ్డారు. ఓడిపోయిన తర్వాత కూడా చంపడానికైనా చావడానికైనా సిద్ధమంటూ రౌడీయిజం చేస్తున్నారని అన్నారు. రౌడీయిజం చేసే వారి తోక కత్తిరిస్తామని... రౌడీలను విధ్వంసకారులను తరిమి కొట్టే సత్తా కుప్పానికి ఉందని హెచ్చరించారు. ఫ్లెక్సీలకు పొట్టేళ్లు బలి ఇచ్చి రక్తాభిషేకం చేస్తున్న వారిని సైకోలు అనాలా..? మానసిక రోగులు అనాలా..? అంటూ వ్యాఖ్యానించారు. తిరుమల పవిత్ర లడ్డూను కూడా కల్తీ చేశారని మండిపడ్డారు. ప్రతి ఎన్నికలోనూ సైకిల్ గుర్తుకు మాత్రమే ఓటేసి మద్దతిచ్చిన నియోజకవర్గాలు ఒకటి కుప్పం, రెండోది హిందూపూర్ అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని జూనియర్ డాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ మేరకు జూనియర్ డాక్టర్లకు స్టైఫండ్ పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. **MBBS, BDS**లకు 10 శాతం, పీజీలకు 5 శాతం, సూపర్ స్పెషాలిటీకి 3.5 శాతం స్టైఫండ్ పెంచింది. స్టైఫండ్ పెంపుతో ప్రభుత్వానికి రూ.34.08 కోట్ల అదనపు ఖర్చు కానుంది. ఏపీ సర్కార్ నిర్ణయంపై జూనియర్ డాక్టర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, దివంగత మాజీ ఎంపీ సరమల్లి శివప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. తన చిన్ననాటి మిత్రుడిని స్మరించుకుంటూ చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ఒక సందేశాన్ని పంచుకున్నారు.శివప్రసాద్ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, మంత్రిగా, ఎంపీగా ప్రజలకు విశేష సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. ప్రజాసేవతో పాటు సినిమా, నాటక రంగాల్లో నటుడిగా, దర్శకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారని గుర్తుచేసుకున్నారు"ప్రజాసేవకు అంకితమైన మిత్రుడు శివప్రసాద్ జ్ఞాపకాలు ఎప్పటికీ నా మదిలో నిలిచి ఉంటాయి" అని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజం కోసం శివప్రసాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి తన సందేశంలో వెల్లడించారు.

దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయి

పేరు తీసుకొచ్చిన వారికి అన్యాయం చేయడం సరికాదని అన్నారు. దైవంలా భావించే టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని లోకేశ్ విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చూపించి టీచర్ ఉద్యోగాలు సాధించిన వారిని వైసీపీ అవమానిస్తోందని ఆరోపించారు.తమకు న్యాయం చేయాలంటూ స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లు విజయవాడ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని లోకేశ్ తెలిపారు. ఈ సమయంలో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు టీచర్లపై దాడికి దిగారని ఆరోపించారు.రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని లోకేశ్ ఆరోపించారు. గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని అన్నారు.టీచర్లపై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలని సూచించారు.విజయవాడలో డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై వైసీపీ నేతలు దాడి చేయడంపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. గురువులపై దాడి చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. గురువులపై దాడి చేసిన క్రిమినల్ గ్యాంగ్‌లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. వాళ్ల భరతం పడతామని వార్నింగ్ ఇచ్చారు. అందరూ దైవంలా భావించే గురువులను వైన్ షాపులకు కాపలా పెట్టిన జగన్.. ఉపాధ్యాయులను గౌరవిస్తారని అనుకోవడం భ్రమ అని అన్నారు. అత్యుత్తమ ఆటతీరుతో రాష్ట్రం, దేశ సత్తాను ప్రపంచానికి చాటిన క్రీడాకారులను స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు అంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని వ్యాఖ్యానించారు.జగన్ ఫేక్ ముఠా తప్పుడు నిందలతో అవమానాలు పాలైన స్పోర్ట్స్ కోటా డీఎస్సీ 2025 టీచర్లు తమకు న్యాయం చేయాలంటూ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని మంత్రి తెలిపారు. క్రీడలతో దేశ పతాకాన్ని రెపరెపలాడించి, ప్రతిభతో టీచర్ ఉద్యోగం సాధించిన స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ ఫ్యాక్షన్ ముఠా శాప్ కార్యాలయం వద్ద దాడికి దిగిందని మండిపడ్డారు. రౌడీ షీటర్లు, గంజాయి- బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పడం జగన్ నేర మనస్తత్వాన్ని బయటపెట్టిందని విమర్శించారు. పూజించాల్సిన గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేసిన జగన్ క్రిమినల్ గ్యాంగులను వదిలే ప్రసక్తి లేదన్నారు. టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలన్నారు. వైసీపీ ప్రేరేపిత రౌడీ షీటర్లు, గంజాయి-బ్లేడ్ బ్యాచ్‌ల పనిపడతామంటూ ఎక్స్‌లో లోకేశ్ పోస్ట్ చేశారు.గతంలో బీఆర్ఎస్, బిజెపి దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు తోసిపుచ్చింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ప్రకారం, స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నందుకు దానం నాగేందర్‌ను 2024 ఏప్రిల్ 23వ తేదీ నుండి అమలులోకి వచ్చేలా ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు హైకోర్టు తీర్పు ఇచ్చింది. పిటిషన్లను తిరస్కరిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం చట్టబద్ధమైనది కాదని కోర్టు స్పష్టం చేసింది.పార్టీ మారిన ఇతర ఎమ్మెల్యేలపై కూడా త్వరలోనే ఇలాంటి నిర్ణయాలే వెలువడతాయని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ

అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు.గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫకృద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు.ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.

రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (గ్రాజీఖ్) నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.పర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు.. వచ్చే పరిస్థితిని ఎదుర్కోవడంలో మాత్రం ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదంటూ ఆక్షేపించారు. వర్షపాతం లోటు స్పష్టంగా కనిపిస్తున్నా డ్రామాలు ఆడారని ధ్వజమెత్తారు. స్విచ్‌లు నొక్కడం, లాకులు ఎత్తడం, ఫొటోలకు పోజులివ్వడం మాత్రమే చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం మాటలు నమ్మి సాగులోకి దిగిన రైతులు ఇప్పుడు తీవ్ర కరువు పరిస్థితుల్లో నిండా మునిగారని, ప్రతి ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పుణ్యాన రైతులకు అన్నీ కష్టాలేనని.. ఉచిత పంటల బీమా రక్షణ లేకుండా పోయిందని నిప్పులు చెరిగారు. శ్రీశైలం నుంచి రాయలసీమకు సకాలంలో నీళ్లు ఇవ్వలేదని.. విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని వదిలేశారని.. పులిచింతల ఎగువ, దిగువన తెలంగాణ ఎడాపెడా లిఫ్ట్‌ల నిర్మాణం చేపట్టినా చంద్రబాబు నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్, జూలై, ఆగస్టులో వరుసగా మూడు నెలలు వర్షపాతం లోటు స్పష్టంగా కనిపిస్తున్నా ప్రభుత్వం స్పందించ లేదంటూ వైఎస్ జగన్ తప్పుబట్టారు. కరువు మండలాలు ఇంకా ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. కర్ణాటక చాలా ముందుగానే ఆ పని చేసిందని గుర్తు చేశారు. కరువు ముంచుకొస్తున్నా ప్రత్యామ్నాయ విత్తనాలు సిద్ధం చేయలేదని, పశుగ్రాసాన్ని జిల్లాలకు పంపలేదని, కనీసం ఉపాధి హామీ అదనపు పనిదినాలు కూడా కోరలేదంటూ దుయ్యబట్టారు.

జూరాల ఆయకట్టు పంటలను కాపాడాలి

సిద్ధమైన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ సర్కారు కుట్ర చేస్తోందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో మండిపడ్డారు.మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సి.లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులను అక్రమంగా నిర్బంధిం చడం రేవంత్ రాక్షస మనస్తత్వానికి నిదర్శన మన్నారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే జిల్లాలోని అనేక మండలాల్లో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలకు చీకటి ఆదేశాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాలలో తొమ్మిది టీఎంసీల నీటి లభ్యత ఉన్నా విడుదల చేయకుండా కుంటిసాకులతో రేవంత్ సర్కారు పంటల ఉసురు తీస్తోందన్నారు. తమ పంటలను కాపాడుకునే తపనతో గుండెపగిలిన రైతులు జూరాల గేట్లు ఎత్తే ప్రయత్నం చేస్తే వారిపై అక్రమ కేసులు బనాయించిన ప్రభుత్వం అన్నదాతలను అన్ని విధాలా అరిగోస పెడుతోందని ఆయన విమర్శించారు. తెలంగాణ గడ్డపై ఉన్న జూరాల ప్రాజెక్టు పరిసరాల్లోకి రైతులు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వందలాదిమంది పోలీసులను మోహరించడం ముమ్మాటికీ సిగ్గుమాలిన చర్య అని అన్నారు. తాగునీటికి కేవలం రెండు టీఎంసీలు సరిపోతాయని తెలిసినా తొమ్మిది టీఎంసీలు ఉన్న జూరాల నుంచి చుక్క నీరు విడుదల చేయకుండా ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులను సంక్షోభంలోకి నెట్టడం క్షమించరాని పాపం అని అన్నారు. అరెస్టు చేసిన తమ నేతలను విడుదల చేయడంతోపాటు జూరాల ఆయకట్టు రైతులకు వెంటనే నీరు విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ఈ కాంగ్రెస్ సర్కారు కుప్పకూలడం ఖాయం అని కేటీఆర్ హెచ్చరించారు.రైతుల పక్షాన పోరాడుతున్న తమ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఇతర నాయకులను అక్రమంగా నిర్బంధించడం దుర్మార్గం అని శాసన సభలో బీఆర్ఎస్ ఉపనాయకుడు టి.హరీశ్‌రావు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను శ్రీశైలం నుండి 738 కి.మీ దూరంలో ఉన్న పెన్నా బేసిన్‌లోని కుప్పం వరకు తరలిస్తుంటే పక్కనే ఉన్న పాలమూరుకు మాత్రం ఎందుకు తరలించడం లేదు అని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పాలనా వైఫల్యం కాదా.. పాలకుల చేతగానితనం కాదా.. అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టులో భాగంగా నార్లపూర్, ఏదుల, కరివెన, వట్టెం కలిపి మొత్తం 50 టీఎంసీల సామర్థ్యంతో జలాశయాలను కేసీఆర్ నిర్మిస్తే వాటిని నీళ్లతో నింపే సోయి కూడా మీకు లేదా అని ఆయన ప్రశ్నించారు. గత రెండున్నరేళ్లు కృష్ణానదిలో పుష్కలంగా నీళ్లు పారినా ఎందుకు మోటర్లను నడపలేదు.. శ్రీశైలం నిండు కుండలా ఉన్నా రైతులకు నీళ్లు ఎత్తిపోసే ఆలోచన ఎందుకు చేయలేదు.

ఉపాధ్యాయులను రాజకీయాల్లోకి లాగడం దారుణం : సుధాకర్

రాయచోటి, మహిన్యూస్, సెప్టెంబర్ 22 : ఉపాధ్యాయులను రాజకీయాల్లోకి లాగడం దారుణం అని రాయచోటి రూరల్ మండల అధ్యక్షులు గండికోట సుధాకర్ అన్నారు. రాయచోటిలోని టీడీపీ కార్యాలయంలో సుధాకర్ మాట్లాడుత డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వస్తున్న ఆరోపణలకు ఉపాధ్యాయులే వివిధ ప్రాంతాల్లో స్పందించారని తెలిపారు. కర్నూలు కొండారెడ్డి బురుజు, విజయవాడలో అంబేద్కర్ విగ్రహం, విశాఖ సముద్ర తీరం వద్ద తమ ఉద్యోగాలు తమ కష్టార్జితం అని ఉపాధ్యాయులు స్పష్టం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల గంజాయి, డ్రగ్స్ మత్తులో బరితెగించిన అల్లరి మూకలు దాడులకు తెగబడుతుంటే, టీచర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని తెలిపారు. అలాంటి ఉపాధ్యాయులను సైతం గత ప్రభుత్వం కరోనా సమయంలో బ్రాందీ షాపుల వద్ద నిలబెట్టిన ఘనత కూడా వారికే దక్కుతుందన్నారు. ప్రతి నిజాన్ని అబద్ధం అని చెప్పి, అబద్ధాన్ని నిజం చేయాలని చూస్తున్న వైసీపీకి యావత్ రాష్ట్ర ఉపాధ్యాయులందరూ బుద్ధి చెప్పే రోజు దగ్గరపడిందని హెచ్చరించారు. తమ గౌరవానికి భంగం కలిగించ వద్దంటూ ఉపాధ్యాయులు సమావేశాలు, నిరసనలు చేపట్టాల్సి రావడం మన రాష్ట్ర దౌర్భాగ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కోటకొండ రవి శంకర్ పాల్గొన్నారు.

జమ్మలమడుగులో మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

కడప జిల్లా/జమ్మలమడుగు, మహి న్యూస్ సెప్టెంబర్ 22: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా రోడ్లు, డివైడర్లు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రగుంట్ల, జమ్మలమడుగు మున్సిపాలిటీలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మీడియా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.38 కోట్లు

రోడ్లు, డివైడర్లు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

కడప జిల్లా/జమ్మలమడుగు, సెప్టెంబర్ 22, (మహి న్యూస్) మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే

ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలో హ్యామ్ పథకంలో భాగంగా జమ్మలమడుగు మున్సిపాలిటీకి రూ.22 కోట్లు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి రూ.16 కోట్లతో

చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్ సుబ్బరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. మున్సిపాలిటీల్లో ప్రధానంగా రోడ్లు, డివైడర్లు, వీధి దీపాలు, పార్కులు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ అభివృద్ధి పనులను అడ్డుకుంటూ అభివృద్ధికి ఆటంకంగా మారారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డూకు రూ.1.01 లక్షల ధర

పావని సర్కిల్‌లో వేలం పాటలో దక్కించుకున్న రేవనూరి రాజకుమార్

గాలివీడు: సెప్టెంబర్22(మహి న్యూస్): గాలివీడు పావని సర్కిల్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ ప్రసాదానికి వేలం పాటలో భారీ ధర పలికింది. భక్తుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో రేవనూరి రాజకుమార్ రూ.1,01,000లకు లడ్డూను దక్కించుకున్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పావని సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాటను ఉత్సాహంగా నిర్వహించారు. భక్తులు, స్థానికులు వేలం పాటలో పాల్గొనగా రేవనూరి రాజకుమార్ అత్యధికంగా రూ.1.01 లక్షలు పాట పాడి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రేవనూరి రాజకుమార్‌ను అభినందించారు. వినాయకుడి ఆశీస్సులతో కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

ఉద్యోగి సస్పెన్షన్‌పై జిల్లా కోర్టు ఉత్తర్వులు

కడప, సెప్టెంబర్ 22 (మహి న్యూస్): రాయచోటి ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్‌గా డిప్యుటేషన్‌పై పనిచేస్తూ, సిద్దవటం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఎన్. మున్నాజి రావును సస్పెండ్ చేస్తూ కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి, క్రమశిక్షణాధికారి జి. రామ గోపాల్ సెప్టెంబర్ 21న ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత క్రిమినల్ కేసుల నేపథ్యంలో సెప్టెంబర్ 11న ఆయనను అరెస్ట్ చేసి న్యాయ కస్టడీకి తరలించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతరం సెప్టెంబర్ 18న బెయిల్‌పై విడుదలైనట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు, 1991లోని రూల్ 8(2)(ఎ) ప్రకారం సెప్టెంబర్ 11 నుంచి అమల్లోకి వచ్చే విధంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ కాలంలో నిబంధనల ప్రకారం జీవన భృతి పొందేందుకు ఆయన అర్హులని పేర్కొన్నారు. అదేవిధంగా, సిద్దవటం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సంబంధిత వివరాలు, ఆధారాలతో కూడిన సమగ్ర నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశించారు.

నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఆర్‌అండ్‌బీ సూపరింటెండింగ్ ఇంజనీర్

కడప, సెప్టెంబర్ 22 (మహి న్యూస్): కడప జిల్లాకు నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రధాన మరియు సెషన్స్ న్యాయమూర్తి జి. రామ గోపాల్ను రహదారులు, భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. చంద్రశేఖర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్ప మొక్కను అందజేసి స్వాగతం పలికారు. జిల్లాలో న్యాయశాఖకు సంబంధించిన భవనాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై ఇరువురు పరస్పరం చర్చించారు.

జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..!

జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు

కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 22: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి

మల్లికార్జునుడు ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కార్యాచరణ బృందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులి పురుగుల నివారణ మందు అందించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1 నుండి 2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 200 మిల్లీగ్రాముల ఆల్బెండజోల్, 3 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 400 మిల్లీగ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్న భోజనం అనంతరం మింగించాలని సూచించారు. పాఠశాలలకు వెళ్లని పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 25న, అలాగే మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు అక్టోబర్ 5న నులి పురుగుల నివారణ మందు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. నులి పురుగుల నివారణతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. గోర్లు క్రమం తప్పకుండా కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన అనంతరం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, కాళ్లకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకుండా మరుగుదొడ్లను వినియోగించడం వంటి అంశాలపై ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు కోరారు. కార్యక్రమం ప్రాముఖ్యతను తెలియజేస్తూ గోడపత్రాలను కూడా విడుదల చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, జెడ్పీ సీఈఓ, జాయింట్ డైరెక్టర్ (సాంఘిక సంక్షేమం), జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్, డా. జె. ప్రవీణ్ కుమార్, డీఐఓ, డా. ఎస్. అరీఫుల్లా, వీవో ఆర్‌బీఎస్‌కే/ఎన్‌సీడీ డా. ఎం. తాహా, డీపీఎంఓ ఎన్‌హెచ్ఎం డి. భారతి, జిల్లా మాస్ మీడియా విస్తరణ అధికారి ఎన్. నవీన్ కుమార్, కార్యక్రమ నిర్వాహకుడు ఆర్‌బీఎస్‌కే ఎం. రామమూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా లో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నాం...

- జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి.

వెలిదండ్ల గ్రామంలో అవకాడో పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 22: పులివెందుల నియోజక వర్గం, లింగాల మండలం, వెలిదండ్ల గ్రామంలో రైతు కర్నా వరదారెడ్డి సాగు చేస్తున్న అవకాడో పంటను మంగళవారం జిల్లా

కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా అవకాడో తోటను సందర్శించిన కలెక్టర్, పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, దిగుబడి, మార్కెట్ ధరలు, రైతుకు లభిస్తున్న ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. అవకాడో వంటి అధిక పోషక విలువ కలిగిన ఉద్యాన పంటల

సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. పంట ఎంపిక నుంచి సాగు, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, కోత అనంతర నిర్వహణ, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలను ఉద్యానశాఖ అధికారులు అందించాలని ఆదేశించారు. అలాగే అవకాడో సాగుకు అనుకూలమైన భూములు, నీటి వనరులు ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆసక్తి ఉన్న రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అవకాడో సాగును విస్తరించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉద్యాన పంటల ప్రోత్సాహకాలు, రాయితీలు మరియు ఇతర పథకాలపై రైతులకు పూర్తి సమాచారం అందించి, అర్హులైన రైతులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెలిదండ్ల గ్రామంలో అవకాడో సాగు చేస్తున్న రైతు అనుభవాలను ఇతర రైతులకు కూడా తెలియజేసి,

జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరిచే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంటకు మార్కెటింగ్ సదుపాయాలు, గిట్టుబాటు ధరలు లభించేలా రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, పంట ఉత్పత్తిని నాణ్యతా ప్రమాణాలతో మార్కెట్‌కు తీసుకెళ్లే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుబ్రమన్యేశ్వర రావు, ఉద్యాన శాఖాధికారి హరి ప్రసాద్, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, ఎపిఎంఐపి పిడి రమణ, మాజీ శాసన మండలి సభ్యులు రవీంద్ర నాద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల అభివృద్ధికి రూ.20 కోట్లతో పనులు

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత: కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప జిల్లా/పులివెందుల, సెప్టెంబర్ 22 (మహి న్యూస్): పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 121 పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో రూ.11,360 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా పులివెందుల పురపాలక సంఘ పరిధిలో రూ.20 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక పురపాలక సంఘ కార్యాలయ వేదికగా కలెక్టర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణాల్లో తాగునీరు, మురుగునీటి కాలువలు, రహదారులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి నిధులను వినియోగించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 9 పురపాలక సంఘాల పరిధిలో గత ఆరు నెలల్లో సుమారు రూ.1,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.

పులివెందుల పురపాలక సంఘ పరిధిలో మరో రూ.40 కోట్ల పట్టణ అభివృద్ధి నిధులతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.11.90 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులను రానున్న ఆరు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

రూ.480 కోట్ల తాగునీటి పథకం

పులివెందుల ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో లింగాల మండలం పార్నపల్లి వద్ద రూ.480 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పులివెందుల తాగునీటి సరఫరా పథకం పనులు దాదాపు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ నెలాఖరులోగా పథకాన్ని ప్రారంభించేందుకు చర్యలు

తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా 299 గ్రామాలతో పాటు పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలకు తాగునీటి అవసరాలు తీరనున్నాయని వివరించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పురపాలక శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్నయ్య, పురపాలక కమిషనర్ తనూజ, మాజీ శాసన మండలి సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు పొరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.480 కోట్లతో పులివెందుల తాగునీటి పథకం

పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప/పులివెందుల సెప్టెంబర్ 22 (మహి న్యూస్): పులివెందుల ప్రాంత ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో రూ.480 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పులివెందుల తాగునీటి సరఫరా పథకం పనులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం పరిశీలించారు. లింగాల మండలం పార్నపల్లి గ్రామం వద్ద జరుగుతున్న పథకం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.. త్వరలో పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పథకంలో చేపడుతున్న వివిధ పనులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఇంకా పూర్తి చేయాల్సిన పనులపై అధికారులతో సమీక్షించారు. పులివెందుల ప్రాంత ప్రజలకు నిరంతరాయంగా, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు అవసరమైన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, డీపీఓ రామచంద్ర, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, మాజీ శాసన మండలి సభ్యుడు రవీంద్రనాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్లతో మధ్యాహ్న భోజన పథకంలో నూతన అధ్యాయం..

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

కడప జిల్లా /పులివెందుల, మహి న్యూస్ సెప్టెంబర్, 22 : ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పరిశుభ్రమైన, వేడివేడి భోజనం అందించడమే లక్ష్యంగా.. గతంలో వంట ఏజెన్సీల నిర్వహణలో ఎదురైన లోపాలను అధిగమిస్తూ.. జిల్లాలో అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ మధ్యాహ్న భోజన పథకంలో గుణాత్మక మార్పుకు నాంది పలుకుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. మంగళవారంవారం పులివెందుల మున్సిపల్ పాఠశాలలో నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ నిర్వహణ, అమలు తీరును జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అత్యాధునిక సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్

వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో మధ్యాహ్న భోజన పథకం చిన్నచిన్న వంట ఏజెన్సీల నిర్వహణలో ఉండడంతో పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిమాణం, సమయానికి సరఫరా వంటి అంశాల్లో కొన్ని సమస్యలు ఎదురయ్యేవని అన్నారు. ఆ పరిస్థితులకు పూర్తిగా స్వస్తి పలికేలా జిల్లాలో వినూత్నంగా సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట విద్యా శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎడిఫై పాఠశాలకు జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక గుర్తింపు

తిరుపతి,సెప్టెంబర్ 22, మహి న్యూస్ : తిరుపతి విద్యా రంగంలో మరో కీలక మైలురాయి నమోదైంది. దేశవ్యాప్త పాఠశాలల ప్రతిభ పురస్కారాలు -- 2026 (సి-ఫోర్ సంస్థ ఆధ్వర్యంలో) భారతీయ విద్యా ప్రణాళికను

అనుసరించే ఉత్తమ సహవిద్యా దిన పాఠశాలల విభాగంలో తిరుపతి ఎడిఫై పాఠశాల విశేష ప్రతిభ కనబరిచింది. ఈ ర్యాంకుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో 10వ స్థానం, తిరుపతి నగర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఎడిఫై పాఠశాల అధినేత ప్రణీత్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని స్వీకరించారు. ఉన్నత విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సమగ్ర వికాసం, నిరంతర నాణ్యమైన బోధనకు దక్కిన గౌరవమిది. ఈ ఘనత తిరుపతి నగరానికే కాక యావత్ విద్యా రంగానికే గర్వకారణం. ఈ ప్రతిష్ఠాత్మక విజయాన్ని సాధించిన ప్రణీత్ సహా పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు.

బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి సేవకులు సేవలు అద్భుతం

టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి

తిరుమల,సెప్టెంబర్ 22, మహి న్యూస్ : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి సేవకులు అద్భుతమైన సేవలు అందించారని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి కొనియాడారు. తిరుమలలోని సేవా సదన్-2 లోని సత్సంగం హాలులో శ్రీవారి సేవ గ్రూప్ సూపర్వైజర్లతో మంగళవారం ఉదయం ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి

సేవకుల సేవల పట్ల భక్తులందరూ ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. గరుడసేవ సందర్భంగా మాడ వీధుల్లోని భక్తులకు అన్న పానీయాలు, తాగునీటి పంపిణీలో శ్రీవారి సేవకులు చేసిన కృషి అభినందనీయమన్నారు. శ్రీవారి సేవకుల సేవలను పర్యవేక్షించిన గ్రూప్ సూపర్వైజర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో రాబోయే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో కూడా తమ అత్యుత్తమ నిస్వార్థ సేవలు అందించాలని కోరారు. సీవీఎస్వో మురళీకృష్ణ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి చిన్ని అసౌకర్యం కూడా కలగకుండా సేవలు అందించిన శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీవారి సేవ గ్రూప్ సూపర్వైజర్లు వివిధ ప్రాంతాల్లో తాము సేవా విధులు నిర్వహిస్తున్న సమయంలో తమ ఫీడ్బ్యాక్ ను అందించారు. ఈ సమావేశంలో టీటీడీ సీపీఆర్వో, శ్రీవారి సేవా విభాగం అధిపతి డాక్టర్ టి.రవి, పీఆర్వో (ఎఫ్ఏసి) కుమారి పి.నీలిమ, శ్రీవారి సేవా విభాగం సిబ్బంది, దాదాపు 150 మంది గ్రూప్ సూపర్వైజర్లు(వీరిలో తొలిసారి సింగపూర్, ఆఫ్రికా దేశాలకు చెందిన ఎన్నారై లు), తదితరులు పాల్గొన్నారు.

సానుకూల దృక్పథంతో సుఖమయ జీవితం !

డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి

తిరుపతి, సెప్టెంబర్ 22,మహి న్యూస్ : సమస్యలను సానుకూల దృక్పథంతో ఎదుర్కొంటే జీవితం సుఖమయంగా సాగుతుందని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్.బి. సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతిలోని రాస్ భవన్‌లో పొదుపు సంఘాల సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన సానుకూల దృక్పథంపై అవగాహన కల్పించారు. జీవితం ఒక ప్రయాణమని, ఇందులో సుఖదుఃఖాలు, గెలుపోటములు

సహజమని చెప్పారు. మనకు ఎదురయ్యే పరిస్థితుల కంటే వాటిని మనం ఎలా స్వీకరిస్తామన్నదే జీవితంపై ప్రభావం చూపుతుందన్నారు. సమస్యలను కష్టాలుగా కాకుండా సవాళ్లుగా స్వీకరించాలని, ఒత్తిళ్లను ఎదురుదెబ్బలుగా కాకుండా మనలోని సామర్థ్యాలను వెలికితీసే అవకాశాలుగా చూడాలని సూచించారు.ఒకే విధమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు నిరాశకు గురవుతుండగా, మరొకరు ధైర్యంగా ముందుకు సాగడానికి వారి ఆలోచనా విధానమే కారణమని తెలిపారు. ప్రతికూల ఆలోచనలు ఒత్తిడిని పెంచుతాయని, సానుకూల ఆలోచనలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని వివరించారు. ఇతరులతో తమ జీవితాలను పోల్చుకోవడం మానుకోవాలని, ఎవరి జీవితం వారిదేనని చెప్పారు. తమకు లేని వాటి గురించి బాధపడటం కంటే, ఉన్న ఆరోగ్యం, కుటుంబం, ఆర్థిక చేయూత వంటి వాటిపట్ల కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు. అప్పులు, వ్యాపార నష్టాలు వంటి సమస్యలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా, వాటి నుంచి ఏం నేర్చుకోవాలి, ఎలా ముందుకు వెళ్లాలి అనే దిశగా ఆలోచించాలని చెప్పారు. ఎస్ కె డి నగర్ లక్ష్మి రాజేశ్వరి సంఘం లోని యస్. సైనా వారి భర్త యస్. బసవరాజు మరణించడంతో వారి కుమార్తి కీ 130000రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. రాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. నాగరాజు మాట్లాడుతూ రాస్ ఆర్థిక చేయూత అందించడంలో పాటు కుటుంభవ్యవస్థకు కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమం లో నాగేశ్వరావు. గిరిప్రసాద్, ఝాన్సీ. సైకాలజీ స్ట్ కవిత, బాలాజీ, క్లస్టర్ లీడర్లు, 200మహిళలు పాల్గున్నారు

కుప్పం నియోజకవర్గంలోని తుంసీ హెలిప్యాడ్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘనంగా వీడ్కోలు పలికారు

కుప్పం, మహి న్యూస్, సెప్టెంబర్ 22: రెండు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ముగించుకుని మంగళవారం కుప్పం నియోజకవర్గంలోని తుంసీ హెలిప్యాడ్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘనంగా అధికారులు, అనధికారులు వీడ్కోలు పలికారు, వీడ్కోలు పలికిన వారిలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,ఎమ్ ఎల్ సి కల్చర్ల శ్రీకాంత్, జిల్లా ఎస్ పి తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, పి డి కడ వికాస్ మర్మాట్, ఎ పి ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, మనోహర్, ఎక్స్ ఎంఎల్ సి గౌనివారి శ్రీనివాసులు, పలమనేరు, కుప్పం మరియు మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డా.సురేష్ బాబు, డీఎఫ్ఓ సుబ్బరాజు, కూటమి నాయకులు, ఇతరులు పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం 06.15 నిమిషాలకి హెలిప్యాడ్ నుండి బయలుదేరి వెళ్లారు.

జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 22: తిరుపతి జిల్లాలోని యువతలో సృజనాత్మకత, ప్రతిభ, సాంస్కృతిక నైపుణ్యాలను వెలికితీసే లక్ష్యంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ నందు జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్ ను సెట్విన్ సీ ఈ ఓ తో కలసి యశ్వంత్ కుమార్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈ నెల 23 న ఉదయం 9.00 గం.లకు శ్రీ వేంకటేశ్వర పశు వైద్య కళాశాల ఆడిటోరియం న ప్రారంభం అవుతుందని, జిల్లాలోని 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ యువజన ఉత్సవాల్లో పాల్గొనవచ్చని తెలిపారు. యువజన ఉత్సవాలలో భాగంగా జానపద నృత్యం, జానపద గీతం, పెయింటింగ్, వీధి నాటకం, కథ రచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను తదుపరి రాష్ట్ర స్థాయి, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపికయ్యే విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణం, భోజనం, వసతి తదితర సదుపాయాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన, ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం

భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

గోవిందనామస్మరణతో మారుమోగిన తిరుమాడ వీధులు

తిరుమల, సెప్టెంబర్ 22,మహి న్యూస్ : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని రథాన్ని లాగి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి తిరువీధి వీధుల్లో ఊరేగించారు. స్వామివారు రథంపై విహరిస్తుండగా భక్తులు అడుగడుగునా హారతులు సమర్పిస్తూ, "గోవిందా.. గోవిందా" అంటూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గోవిందనామస్మరణతో తిరుమాడ వీధులు మారుమోగాయి.

ఆర్ష సంప్రదాయంలో రథోత్సవానికి విశిష్ట స్థానం

అనాదికాలం నుంచి రాజులకు రథసంచారం ప్రసిద్ధమైంది. యుద్ధాల్లోనూ రథాలను విరివిగా ఉపయోగించినట్లు భారతాది ఇతిహాసాలు, పురాణాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడని ఆర్ష గ్రంథాలు పేర్కొంటున్నాయి. ప్రసిద్ధ దేవాలయాల్లో ఉత్సవమూర్తులను రథంపై అధిష్ఠింపజేసి ఊరేగించే సంప్రదాయం ఆగమశాస్త్ర సమ్మతంగా కొనసాగుతోంది.

"రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే"

తిరుమల శ్రీవారి రథోత్సవం విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. "రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే" అనే ఆర్షవాక్యం రథంపై కొలువుదీరిన శ్రీకేశవుని దర్శనం పరమపవిత్రమైనదని తెలియజేస్తోంది. భక్తులు రథానికి కట్టిన తాళ్లను పట్టుకుని స్వామివారి రథాన్ని ముందుకు లాగుతూ భక్తి పరవశ్యంలో మునిగిపోయారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రథోత్సవం సురక్షితంగా జరిగేలా టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

రథోత్సవంలో అంతర్లీనమైన ఆత్మతత్త్వం

రథోత్సవానికి విశిష్టమైన తాత్త్విక సందేశం కూడా ఉంది. కఠోపనిషత్తులో ఆత్మను రథికుడిగా, శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనస్సును పగ్గాలుగా, ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణించారు. ఇంద్రియాలకు విషయాలే మార్గాలుగా పేర్కొంటూ ఆత్మ--అనాత్మ వివేకాన్ని ఉపదేశించింది. రథోత్సవం భక్తులకు ఈ ఆధ్యాత్మిక తత్త్వాన్ని గుర్తుచేస్తుంది. భక్తులు రథాన్ని లాగుతున్నప్పటికీ, సకల జీవుల్లో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తన భక్తులను అనుగ్రహిస్తూ తన రథాన్ని తానే నడిపిస్తున్నాడనే భావన ఈ ఉత్సవంలో అంతర్లీనంగా ఉంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో డా. ఎ. శరత్, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్వీబీసీ ఛైర్మన్ శ్రీధర్ వర్మ, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

రేపటి నుంచి 26 వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

తిరుమల , సెప్టెంబర్ 22,మహి న్యూస్ : తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలకు ముందుగా నిర్వహించే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ పవిత్రతను పరిరక్షిస్తూ, వైదిక సంప్రదాయాలకు అనుగుణంగా ఈ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సెప్టెంబరు 24 నుంచి 26వ తేదీ వరకు జరగనున్న పవిత్రోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా, పవిత్రంగా సిద్ధం చేశారు.

భక్తిశ్రద్ధలతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఈ సందర్భంగా ఉదయం శ్రీ పద్మావతి అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామాగ్రి తదితర సమస్త వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలను కలిపి సిద్ధం చేసిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈ పవిత్ర కార్యక్రమం అనంతరం ఉదయం 9 గంటల నుంచి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతించారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా ఆర్జిత సేవలైన కల్యాణోత్సవం, ఊంజలసేవను టిటిడి రద్దు చేసింది.

సెప్టెంబరు 23న అంకురార్పణ

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 24 నుంచి 26వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, సెప్టెంబరు 23న సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల వరకు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

ఆలయ పవిత్రత పరిరక్షణే పవిత్రోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం

వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి సందర్భాల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయితే యాత్రికులు లేదా సిబ్బంది ద్వారా తెలిసో తెలియకో ఇటువంటి దోషాలు సంభవించే అవకాశం ఉంటుంది. ఇలాంటి కారణాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం కలగకుండా, శాస్త్రోక్త పరిహారంగా ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలను నిర్వహిస్తారు.

మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు

పవిత్రోత్సవాల్లో భాగంగా:

సెప్టెంబరు 24: పవిత్ర ప్రతిష్ఠ
సెప్టెంబరు 25: పవిత్ర సమర్పణ
సెప్టెంబరు 26: పూర్ణాహుతి
కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

రూ.750/- చెల్లించి గృహస్తులు ఒకరికి మూడు రోజులపాటు పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. ఆర్జిత సేవలో పాల్గొనే గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు.

పవిత్రోత్సవాల సందర్భంగా ఆర్జిత సేవలు రద్దు

పవిత్రోత్సవాల నిర్వహణలో భాగంగా భక్తుల సౌకర్యార్థం పలు ఆర్జిత సేవలను టిటిడి రద్దు చేసింది.

సెప్టెంబరు 23 నుండి 26వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజలసేవ, సెప్టెంబరు 24 నుండి 26వ తేదీ వరకు వేదాశీర్వచనం, సెప్టెంబర్ 25, 26వ తేదీల్లో బ్రేక్ దర్శనము, కుంకుమార్చన, లక్ష్మీపూజ సేవలు రద్దు. అదేవిధంగా సెప్టెంబరు 24న తిరుప్పావడ సేవ, సెప్టెంబరు 25న అభిషేకానంతర దర్శనం, , సెప్టెంబరు 26న సామవేద పుష్పాంజలి సేవలను టిటిడి రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ మునివెంగళ్రాయలు , టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మి కాంత్, చలపతి, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

కృష్ణాజలాలతో కుప్పం ప్రాంతం సస్యశ్యామలం..!

కుప్పం, మహి న్యూస్, సెప్టెంబర్ 22: కుప్పం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా హంద్రీ--నీవా సుజల స్రవంతి రెండో దశలో కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా కృష్ణాజలాలను మరింత విస్తృతంగా వినియోగించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హంద్రీ--నీవా కుప్పం బ్రాంచి కెనాల్‌కు కృష్ణాజలాలు చేరిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలహారతి ఇచ్చి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కృష్ణమ్మకు పసుపు కుంకుమ పూలు సారె సమర్పించి కొబ్బరికాయకొట్టి కుప్పం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కుప్పం ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కృష్ణాజలాల రాకతో సాగు, తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడిందని ఆయన తెలిపారు. కుప్పం అభివృద్ధిలో నీటి వనరుల పెంపునకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, నీరు అందుబాటులో ఉంటే వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతాయని సీఎం వివరించారు. గత ఏడాది కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా కృష్ణాజలాలను తీసుకువచ్చి 133 చెరువులను నింపగలిగామని, ఇప్పుడు నియోజకవర్గంలోని సాధ్యమైన ప్రతి చిన్న నీటివనరును కృష్ణాజలాలతో నింపి కుప్పాన్ని మరింత సస్యశ్యామలం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. హంద్రీ--నీవా కుప్పం బ్రాంచి కెనాల్ పుంగనూరు బ్రాంచి కెనాల్‌లో 207.800 కిలోమీటర్ వద్ద ప్రారంభమై 131.200 కిలోమీటర్ల మేర కొనసాగుతూ కుప్పం సమీపంలోని పరమసముద్రం చెరువు వద్ద ముగుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎత్తిపోతలతో పాటు గురుత్వాకర్షణ ఆధారంగా పనిచేసే ఈ కాలువలో మూడు ఎత్తిపోతల కేంద్రాలు ఉన్నాయని, కాలువ ద్వారా నీటిని తరలించేందుకు 48 నీటి విడుదల

మార్గాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కుప్పం బ్రాంచి కెనాల్‌ను తొలుత పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చిన్న నీటిపారుదల చెరువులకు నీరందించడంతో పాటు 6,300 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించే విధంగా రూపొందించినట్లు సీఎం తెలిపారు. కాలువలోని ప్రారంభ భాగంలో 216 క్యూసెక్కులు, మూడో ఎత్తిపోతల కేంద్రం తర్వాత చివరి వరకు 161 క్యూసెక్కుల నీటిని తరలించే సామర్థ్యం ఉందన్నారు. 2025--26 నీటి నియంత్రణ సంవత్సరంలో ఆగస్టు 21న పుంగనూరు బ్రాంచి కెనాల్ నుంచి కుప్పం బ్రాంచి కెనాల్‌లోకి నీరు చేరిందని, ఆగస్టు 25న 131.200 కిలోమీటర్ల దూరంలోని పరమసముద్రం చెరువు వరకు కృష్ణాజలాలు చేరాయని ముఖ్యమంత్రి తెలిపారు. గత వాటర్ సీజన్‌లో లక్ష్యంగా నిర్దేశించిన 110 చెరువులకు మించి 133 చెరువులను పూర్తిగా నింపి 759.21 మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని అందించామని, దీనివల్ల 6,965 ఎకరాల ఆయకట్టు ప్రయోజనం పొందిందని వివరించారు. మరో 29 చిన్న నీటిపారుదల చెరువులకు 46.15 మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని పాక్షికంగా అందించినట్లు తెలిపారు. చెరువులు నిండడంతో ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా మెరుగుపడిందని, దాని ఫలితంగా సాగు కార్యకలాపాలు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలోని రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు గ్రామాల తాగునీటి అవసరాలను కూడా తీర్చేలా హంద్రీ--నీవా నీటిని సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం

ఉందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని సాధ్యమైన అన్ని చిన్న నీటిపారుదల చెరువులను కుప్పం బ్రాంచి కెనాల్ నీటితో నింపాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు కుప్పం, శాంతిపురం, గుడుపల్లె, రామకుప్పం నాలుగు మండలాల్లో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో సర్వే పూర్తయిందని, కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక కూడా సిద్ధమైందని వివరించారు. మొత్తం రూ.439.640 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రణాళిక ద్వారా నాలుగు మండలాల్లో 418 చిన్న నీటిపారుదల చెరువులకు కుప్పం బ్రాంచి కెనాల్ ద్వారా నీటిని అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గుడుపల్లె మండలంలో 96 చెరువులకు రూ.207.140 కోట్లతో నీరందించే పనులతో పాటు పారిశ్రామిక ప్రాంత అవసరాల కోసం 200 మిలియన్ క్యూబిక్ అడుగుల నిల్వ సామర్థ్యంతో కలివానక రిజర్వాయర్‌ను ప్రతిపాదించినట్లు చెప్పారు. రామకుప్పం మండలంలో 128 చెరువులకు రూ.101.830 కోట్లతో, శాంతిపురం మండలంలో 87 చెరువులకు రూ.78 కోట్లతో, కుప్పం మండలంలో 107 చెరువులకు రూ.63.570 కోట్లతో నీరందించేలా ప్రణాళిక రూపొందించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. కుప్పం నియోజకవర్గాన్ని కేవలం ఒక నియోజకవర్గంగా కాకుండా సమగ్రంగా అభివృద్ధి చెందిన ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. నీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తూ కుప్పాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కృష్ణాజలాలు కుప్పం నేలను తడపడం ద్వారా రైతులకు భరోసా, గ్రామాలకు తాగునీటి భద్రత, భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా గుండిశెట్టిపల్లె కేబిసి వద్దా పండుగ వాతావరణం సంతరించుకుంది. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చే కార్యక్రమాన్ని తిలకించేందుకు కుప్పం నియోజకవర్గ ప్రజలు, రథులు, మహిళలు అశేషంగా తరలివచ్చారు. గ్రామీణ సాంస్కృతిక కార్యక్రమాలతో.. ఆ ప్రాంతంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు, శాసనమండలి సభ్యులు డా. కంచర్ల శ్రీకాంత్, డా. వి.ఎం. థామస్, చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, కుప్పం మున్సిపల్ చైర్మన్ వి. పిళ్లారాత్, కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అలాగే చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తిరుభూషణ్‌కుమార్, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, జలవనరుల శాఖ సీఈ ఎం.ఎల్.ఎన్. వీరప్రసాద్, విఠల్ ప్రసాద్, . ఎస్ ఈ మురళీకుమార్ లతో పాటు ఇతర అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com